

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 3 | డిసెంబర్ | 2025 | పేజీలు : 18





# పల్లె పరీక్ష

**గెలుపు బాధ్యత ఎమ్మెల్యేలదే !**

**పల్లెల్లో సర్పంచ్‌ల గెలుపునకు ప్రణాళికలు**

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు స్థానిక ఎమ్మెల్యేలకు పరీక్షగా మారాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజా ప్రతినిధులుగా గెలిచిన తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. పంచాయతీ ఎన్నికల తరువాత ఎంపిటిసి, జెడ్పిటీసీ , మున్సిపల్ , నగర ఎన్నికలు మిగతా 2లో..

## రైతుల అభ్యున్నతికి కేంద్రం కీలక చర్యలు చేపట్టాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2 లో

## లొంగిపోయిన మావోయిస్టు



2 లో




## రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు

ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ

పలువురున్యాయవాదుల రక్తదానం

6 లో

## సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



2 లో

# పల్లె పరీక్ష

మొదటి పేజీ తరువాయి..

జరగనున్నాయి. గ్రామాల్లో తమ ఓటు బ్యాంకు పదిలంగా ఉందా లేదా ప్రభుత్వం పై పల్లెల్లో ప్రజాకూలతను తెలియచేసేం దుకు ఈ ఎన్నికలు రెఫడెండంగా మారాయి. పల్లెల్లో గ్రూపు రాజకీయాలు, ఒకే పార్టీలో నాయకుల మధ్య విభేదాలు తదితర కారణాలు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారాయి. గతంలో అవకాశాలు రాని వాళ్లు, రిజర్వేషన్లు కలిసొచ్చిన నాయకులు, పార్టీ మారిన నాయకులు, సినియర్లు , పాత కొత్త నాయకుల్లో పోటీ చేసే విషయంలో విభేదాలు వస్తున్నాయి. ఒక్కో చోట ఇద్దరు కంటే ఎక్కువగా ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఎంపిక కోసం తర్జన భర్జన పడుతున్నారు.

## గెలుపు కోసం ప్రణాళికలు...

పార్టీ గుర్తు పై పోటీ లేకున్నా పల్లెల్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అనుచర వర్గాల నుండి బరిలో నిలువనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా సర్పంచ్ అభ్యర్థులు గెలువడం , ఓడడం కాంగ్రెస్ పార్టీ ఖాతాలోనే పడనున్నాయి. దీంతో గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజా బలంతో పాటు ఆర్థిక బలం ఉందా లేదా ప్రత్యర్థులతో పోలిస్తే పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు ఎలా ఉన్నారని ఆరా తీసి బరిలో దింపుతున్నారు. చివరికి పార్టీ నుంచి నిలబెట్టిన వారిలో ఎవరైనా ఓడిపోతే గెలిచిన వారిని తమ పార్టీలో చేర్చుకునే అంశాలు పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా అధికార పార్టీ నుంచి ఎమ్మెల్యే లకు తమకు ఆర్థికంగా కొంత సాయం చేయాలనే వినతులు ఇస్తున్నారు. నామినేషర్లు పూర్తయి తుదిగా బరిలో ఉండే అభ్యర్థులు తేలాక ఖర్చు పై ఓ అంచనా వస్తే కొన్ని చోట్ల డబ్బులు సర్దుబాటు చేసే అవకాశాలున్నాయనే వ్యాఖ్యలు పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

# లొంగిపోయిన మావోయిస్టు

జనగామ టౌన్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్, రెండు దశాబ్దాలుగా సౌత్ బస్తర్ ప్రాంతంలో అజ్ఞాతంలో పని చేసిన మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీ లోకేటి రమేష్ అలియాస్ అశోక్ జనగామ డిసిసి కార్యాలయంలో డిసిపి రాజ మహేంద్ర నాయక్ ఎదుట లొంగిపోయారు. పునరావాసం కింద ప్రభుత్వం ప్రకటించిన రివార్డు ను డిసిపి అందించారు. ఆయుధాలు వీడి జనంలో కలవాలని మావోయిస్టులను డిసిపి కోరారు.

# రైతుల అభ్యున్నతికి కేంద్రం కీలక చర్యలు చేపట్టాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ సంబంధిత పథకాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, కేంద్ర నిధుల వినియోగంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్సభలో మంగళవారం ప్రశ్నించారు. రైతుల సమస్యలను తాను పార్లమెంట్ వేదికగా నిరంతరం ప్రస్తావిస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారు. 2025–26 ఖరీఫ్ సీజన్కు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలలో సాధారణ వరి 2,369, మధ్యస్థరకం పత్తి 7,710 క్వింటాల్కు నిర్ణయించబడినట్లు తెలిపారు. 2024–25లో వరంగల్ జిల్లాలో 2.95 లక్షల బేళ్ల పత్తి, 15.56 లక్షల టన్నుల వరి సేకరణ జరగడం రైతులకు నేరుగా ఆదాయ భద్రత కల్పించిందని పేర్కొన్నారు. పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకంతో దేశవ్యాప్తంగా 106.75 లక్షల హెక్టార్లలో సూక్ష్మ నీటిపారుదల అమలు చేయబడిందని, చిన్న రైతులకు 55 శాతం వరకు సబ్సిడీ అందుతోందని తెలిపారు. 2016 తర్వాత 70 ప్రాజెక్టులు పూర్తికాగా, 29.22 లక్షల హెక్టార్ల సాగు సామర్థ్యం పెరిగిందని తెలిపారు. హర్ ఖేత్ కో పాని ద్వారా 22.21 లక్షల హెక్టార్లలో కమాండ్ ఏరియా అభివృద్ధి జరిగిందన్నారు. 2024–25 సంవత్సరంలో ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 12,256 కోట్ల పరిహారం రైతులకు అందించినట్లు, 622 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి బీమా కవరేజిలో ఉండగా 1,514 లక్షల మంది రైతులు లబ్ధిపొందినట్లు మంత్రి ప్రస్తావించారు. అయితే వరంగల్ ప్రాంతానికి అనుగుణంగా రైతులకు అందించే పథకాల అమలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రైతుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అన్యాయం జరిగిన వారికి అండగా బీఆర్ఎస్ లీగల్ సెల్



హనుమకొండ టౌన్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య:అన్యాయం జరిగిన వారికి బిఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారంకేసీఆర్ గారి దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర అనే అంశంపై బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో న్యాయవాదులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ రావు మాట్లాడుతూతెలంగాణకు అన్యాయం జరుగుతోందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని నాడు న్యాయవాదులు ముందుండి కొట్లాడినట్టు తెలిపారు. ఉద్యమ సమయంలో న్యాయవాదులు ఉద్యమకారుల తరపున కేసులు వాదించి తెలంగాణ ఉద్యమానికి చేదోడు వాదోడుగా నిలిచారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో కోర్టు ఆవరణలో సైతం ఉద్యమాలు నడిపిన ఘనత న్యాయవాదులకే దక్కుతుందన్నారు.స్వరాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణలో న్యాయవాదుల సంక్షేమానికి నిధులు, నూతన కోర్టుల ఏర్పాటు, కోర్టుల్లో మౌలిక వసతులను కల్పించారని తెలిపారు. న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన నాలాంటి ఎందరికో కేసీఆర్ రాజకీయ అవకాశాలు సైతం ఇచ్చారని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తితోనే రానున్న 3 ఏళ్లు బీఆర్ఎస్కు అండగా న్యాయవాదులు ఉండాలన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పోరాటం గొప్పదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదులు నాడు ఉమ్మడి రాష్ట్రంలోని అందరు న్యాయవాదుల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాట స్ఫూర్తిని రగిలించారని,

**మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ రావు**

**తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల కృషి మరవలేనిది**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

తెలంగాణ ఉద్యమకారుల తరపున వాదనలు, తప్పుడు కేసులపై కొట్లాడి తెలంగాణ ఉద్యమాన్ని బతికించారన్నారు.గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ శ్రేణులపై నమోదవుతున్న తప్పుడు కేసులను కోర్టుల్లో వాదించి, గెలిచి కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తున్నారని, ప్రజల్లో బీఆర్ఎస్కు ఆదరణను పెంచుతున్నారని పేర్కొన్నారు. లగచర్ల రైతులు, ఫార్మా రైతులు, ట్రిపుల్ ఆర్ బాధితులు, హైడ్రా బాధితులు, తెలంగాణలో కాంగ్రెస్ ఏ వర్గానికి అన్యాయం చేసిన వారు బీఆర్ఎస్ పార్టీనే ఆశ్రయిస్తున్నారని, వారి తరపున బీఆర్ఎస్ పార్టీ, మన లీగల్ సెల్ పోరాడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ పార్టీని, పార్టీని నమ్ముకొని పని చేస్తున్న కార్యకర్తలను తప్పుడు కేసుల నుంచి కాపాడుతోంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ వంటి వారిపై తప్పుడు కేసులు నమోదు అయితే కోర్టుల్లో వాదనలు వినిపించి కాపాడుతోంది. న్యాయవాదులు నాడు రాష్ట్ర సాధనలో నేడు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ, నాయకులకు అండగా ఉంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బీఆర్ఎస్ లీగల్ సెల్ గౌరవ అధ్యక్షులు సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, శ్యామ్ సుందర్, లీగల సెల్ బాధ్యులు శివ రాజ్, నాయిని రవి, శ్రీరామ్ కిరణ్, అంజయ్య గౌడ్, వసంత్ యాదవ్, వేణు పటేల్, అరుణ, రంజిత్, పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలి

**రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

తాడ్వాయి డిసెంబర్ 02మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, మేడారం రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్,డీఎఫ్ఓ





రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రెలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువులోపు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో,ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ,డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలి

**ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు**

**ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో హరీష్ రావు దిట్ట**

**బిసి లకు రిజర్వేషన్లు కల్పించడం బీజేపీకి ఇష్టం లేదు**

**ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి**

**మాజీ ఉపముఖ్య మంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),డిసెంబర్ 02,మేజర్ న్యూస్ (సూర్య):ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో హరీష్ రావు దిట్ట అని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.జనగామ జిల్లాచిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. వందల ఎకరాల భూములు, వందల కోట్ల ఫాంహౌస్ లు ఉన్నాయని కావాలనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ అంచనాలను 1100 కోట్ల నుండి 1700 కోట్లకు పెంచారాని కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉందన్నారు. తమపై వచ్చే ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే హరీష్ రావు,కేటీఆర్ లు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిసి రిజర్వేషన్ల బిల్లును కేంద్రానికి పంపిస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చితేనే బిసి రిజర్వేషన్ల అమలు సాధ్యమని దీనిని బీసి సంఘాల నాయకులు, ప్రజలు గమనించాలన్నారు. ఈవిషయం తెలిసి కూడా కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుం దని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. పని చేయని వారు, పనికిరాని వారు చాలా మాటలు మాట్లాడుతున్నారని, పంచాయతీ ఎన్నికల తర్వాత నియోజకవర్గ అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్న నియోజకవర్గానికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమం లో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, పీఏసిఎస్ వైస్ చైర్మన్ చిర నాగరాజు,పల్లగుట్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎనగందుల నర్సింహరెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు ఎనగందుల రత్నాకర్ రెడ్డి,పేరాల సుధాకర్, నాయకులు ఎడవెల్లి మల్లారెడ్డి,పాశం సురేష్,కర్ణకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**ఎంపీడీవో క్రాంతికుమార్**

మల్హర్,డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మాలహర్ రావు మండలంలో నేటి నుండి 5 వ తేదీ వరకు మూడవ విడత ఎన్నికల స్వీకరణకు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంపీడీవో క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15 గ్రామపంచాయతీలకు నామినేషన్ల స్వీకరణకు ఐదు క్లస్టర్లను ఎంపిక చేశామని తెలిపారు. క్లస్టర్ల వారిగా గుర్తించిన గ్రామాల్లోని క్లస్టర్లలో నామినేషన్లను దాఖలు చేసుకోవాలని సూచించారు. సర్పంచులతో పాటు వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేయాలన్నారు. తాడిచెర్ల క్లస్టర్ జీపీ కార్యాలయంలో తాడిచెర్ల, మల్లారం,చిన్నతూాండ్ల గ్రామాలు. పెద్దతూండ్ల క్లస్టర్ జిపి బిల్డింగ్ లో పెద్దతూండ్ల, అడ్వాలపల్లి,దుబ్బపేట గ్రామాలు. కొయ్యూర్ క్లస్టర్ ఎమ్మార్సీ బిల్డింగ్ లో కొయ్యూర్, రుద్రారం,ఎడ్లపల్లి గ్రామాలు.వళ్లెంకుంట క్లస్టర్ జీపీ బిల్డింగ్ లో వళ్లెంకుంట, ఇప్పలపల్లి, కొండంపేట గ్రామాలు. ఆన్సాన్ పల్లి క్లస్టర్ జీపీ బిల్డింగ్ లో ఆన్సాన్ పల్లి, మల్లంపల్లి, నాచారం గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యు ల అభ్యర్థులు



నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సమయపాలనను పాటించి నామినేషన్లు స్వీకరించే అధికారులకు సహకరించాలని సూచించారు.



## రాష్ట్ర కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

మల్హర్, డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ సిఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.ప్రవళిక జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రవళిక జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొంది, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లుగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్స్ పాల్ తోపాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ ప్రవళిక ను అభినందించారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

కాటారం, డిసెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అకస్మికంగా మంగళవారం తనిఖీలు చేపట్టారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి



అంశాలను సమీక్షించారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరిం చాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర కార్యక్రమంలో సరఫరాల అధికారి కిరణ్ కుమార్, కాటారం తహసీల్దార్ నాగరాజు, వ్యవసాయ అధికారులు పూర్ణిమ, పి సిఈఓ సతీష్, ఏఈఓ అస్మా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కు శివునిపల్లి హై స్కూల్ విద్యార్థి



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య):నవంబర్ 27,28,29 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శివునిపల్లి హై స్కూల్ విద్యార్థి అజ్మీర జగన్ ప్రతిభ చూపాడు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ పోటీలకు ఎంపిక అయ్యాడు. సైన్స్ గైడ్ టీచర్లు ఎం యాదగిరి ,టి. శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ కార్ పార్కింగ్ ఎగ్జిబిషన్ ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మంగళవారం అజ్మీర జగన్ ను ఇన్చార్జ్ హెచ్ఎం కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జగన్ ను సన్మానించారు. జగన్ రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనికాంత్, లక్ష్మీప్రసాద్, ఎం వసంత కుమారి, కృష్ణవేణి, ఫకీర్ దాస్, జి. రవి, రాధాకృష్ణ ,సర్వర్ భాషా, శ్రీదేవి, సురేఖ, ఉమారాణి, శర్మ, నలిని బాయ్, రజని, కే రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ శ్రేయస్సు, స్థితిస్థాపక కార్యక్రమం అమలు కి జిల్లా ఎంపిక

### గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెంపు

### మహిళలు, యువత, రైతులకు లబ్ది

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: వలసలను నిరోధించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ శ్రేయస్సు స్థితిస్థాపకత కార్యక్రమానికి  జనగామ జిల్లా ఎంపిక అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం తెలిపారు. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచి మహిళలను, యువత ను, రైతులను మరింత సంపన్నంగా.. స్థితిస్థాపకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం  2025 బడ్జెట్ లో ప్రకటించిన కార్యక్రమానికి  జిల్లా ఎంపిక అయిన నేపథ్యంలో మంగళ వారం రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రటరీ కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్  ద్వారా జిల్లా లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితి గతులను వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం,అలాగే ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం ,వ్యవసాయం, ఇతర గ్రామీణ సంస్థలను మెరుగుపరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం తదితర అంశాలకు సంబందించిన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు .కార్యక్రమం ద్వారా జిల్లా లో ముమ్మందు  కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల కోసం వేరే ప్రాంతాలకు వలసలు అవసరం లేకుండా గ్రామాల్లో తగినంత అవకాశాలను సృష్టించే ఈ కార్యక్రమం లో  గ్రామీణ మహిళలు రైతులు,యువత, భూమిలేని కుటుంబాలు లబ్ది పొందనున్నట్లు  కలెక్టర్ పేర్కొన్నారు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, మూడవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని ఖనాపూర్, చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచులు, వార్డ్ సభ్యులకు నామినేషన్ స్వీకరణ జరగనున్న దృష్ట్యా  నామినేషన్ల స్వీకరణలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల నిర్వహణ లో ప్రతి దశ అత్యంత కీలకమని పేర్కొంటూ, నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్ వంటి ప్రతి కార్యక్రమం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవోలు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఎంతో అవసరం

### కలెక్టర్ దివాకర టీఎస్

### ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణ



ములుగు ప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో భవిష్యత్తులో ఎంచుకునే మార్గాలపై కెరీర్ గైడెన్స్ అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. స్క్వేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు కలెక్టరేట్ లో 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత ఉండాలని, అందుకు గాను ఉపాధ్యాయులకు ప్రత్యేక విజన్ ఉండాలన్నారు. పాఠాల బోధనతోపాటు భవిష్యత్ కార్యాచరణ చెప్పేందుకు దిశానిర్ధేశం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. 30ప్రత్యేక సెషన్ల ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్




ప్రతినిధి లక్ష్మీరెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, భవిష్యత్ లక్ష్య నిర్ధారణ, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యావకాశాలు, పోటీ పరీక్షలపై అవగాహన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో  విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీల కమని, ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయినా విజయం సాధించినట్టేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన ఐదుగురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసేవరకు ఉచిత స్కాలర్షిప్స్ అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సిద్ధార్థ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, ఎ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి

### సైబర్ మోసాలకు ‘ఫుల్ స్టాప్ ’ పెట్టడానికి సిద్ధం

### జిల్లా ఎస్పీ డా. శబరీష్

### ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్‘ కార్యక్రమం లో సైబర్ అవగాహన  విడుదల చేసిన ఎస్పీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఇంటికీ, ప్రతి విద్యార్థికీ, ప్రతి ఉద్యోగికీ సైబర్ జాగ్రత్తలు తప్పనిసరి  జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సైబర్ నేరాలను నియంత్రించడం, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపు కోసం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ‘ఫ్రాడ్ కో ఫుల్ స్టాప్‘ ప్రారంభోత్సవ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది.డిజిపి  సూచనల మేరకు రాష్ట్రంలోని అన్ని యూనిట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ఖీఎఇఖీఆ) నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త ఫ్రాడ్ క ఫుల్ స్టాప్  ఆరు వారాల సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్  ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్స్ ఆవిష్కరించి విద్యార్థులతొ కలసి ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాలు రోజురోజుకు కొత్త పద్ధతులతో పెరుగుతున్నాయి.ఈ 6 వారాల రాష్ట్రవ్యాప్త కార్యక్రమం ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మహబూబాబాద్ జిల్లా కూడా ఈ డ్రైవ్ను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తుంది అని తెలిపారు.ఓ చిన్న క్లిక్ ఓ చిన్న నమ్మకం మనుషులను లక్షలు కోట్లు కోల్పోవడానికి దారి తీస్తోంది. అందుకే తెలియని లింక్స్, తెలియని కాల్స్, తెలియని అప్లికేషన్స్, నేరగాళ్ల వల అని ప్రజలు గుర్తుంచుకోవాలి అన్నారు.క్యాంపెయిన్ 6-వారాల థీంలు 1వ వారం సైబర్ సారథి 1930,1930 హెల్ప్లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ ప్రాముఖ్యత,2వ వారం స్కాం సే బాచోడిజిటల్ అరెస్టులు, సెక్స్టార్షన్, సైబర్ స్లేవరీ,3వ వారం పైసా పీలం ఇన్వెస్ట్మెంట్ మోసాలు, పార్ట్టైమ్ జాబ్ ఫ్రాడ్, లోన్ యాప్ మోసాలు,4వ వారం హర్ స్క్రీన్ సురక్షిత్ హ్యాకింగ్, ర్యాన్సమ్వేర్, ఆన్లైన్ గేమింగ్/బెట్టింగ్ ప్రమాదాలు,5వ వారం మేర లాగిన్ మేర రూల్ఐడెంటిటీ థెఫ్ట్, ఓటీపీ/కె వై సి మోసాలు,6వ వారంవిమెన్  చైల్ సేఫ్టీడేటింగ్ యాప్ ట్రాపింగ్, సైబర్ బులీయింగ్, సైబర్ స్టాకింగ్ జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టానున్నారు. పోలీస్ స్టేషన్లు,బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లలో మాస్ అవగాహనస్కూల్స్, కాలేజీలలో ప్రత్యేక క్లాస్లు  ఇంటరాక్టివ్ సెషన్లు,షార్ట్ వీడియోలు, సోషల్ మీడియా క్యాంపెయిన్లు,ఆడియో క్లిప్స్, జింగిల్స్, ఫ్లాష్ మాబ్స్,విద్యార్థుల కోసం పోస్టర్/మ్యూరల్ పోటీలు, ఇన్ఫ్లుయెన్సర్లతో అవగాహన వీడియోలు,క్యూ అర్ ఆధారిత అవగాహన పోస్టర్లు,రియల్ టైమ్ సైబర్ మానిటరింగ్  రాపిడ్ యాక్షన్ టీమ్స్ సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కి కాల్ చెయ్యాలి (గోల్డెన్ అవర్లో డబ్బు బ్లాక్ చేసే అవకాశం ఎక్కువ)అదే సమయంలోూఇఖ్క పోర్టల్లో ఫిర్యాదు చేయాలన్నారు. www.cybercrime.gov.in NCRP లో ఫిర్యాదు చేస్తే - సంబంధిత పోలీసులు  బ్యాంక్ టీమ్లు వెంటనే పని ప్రారంభిస్తాయి. ప్రజలకు విజ్ఞప్తి ఏ అనుమానాస్పద లింక్, మెసేజ్, కాల్ నమ్మకండి. మోసపోతే వెంటనే 1930కి కాల్ చేసి,ూఇఖ్క లో ఫిర్యాదు చేయండి. మీ జాగ్రత్తే మీ భద్రత అని స్పష్టం చేశారు.  సైబర్ మోసాలకు ‘ఫుల్ స్టాప్ ’ పెట్టడానికి సిద్ధంగా ఉందని ఎస్పీ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు, గంద్రతి మోహన్,సిఐ మహేందర్ రెడ్డి ఎస్.ఐ కరుణాకర్, మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఎన్.సీ.సీ కాడేట్స్, భరోసా, కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.





# బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి



హనుమకొండ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యాడ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్ గుండు సుధా రాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూమడికొండ డంపింగ్ యార్డు అంశంపై తాను అసెంబ్లీలో ప్రసంగించానని, హైదరాబాద్ నగరం నుండి ఓరుగల్లుకు వస్తుంటే ముఖ ద్వారం మడికొండ అని, డంపింగ్ యార్డ్ తో చాలాసార్లు ఫాగ్ మాత్రమే కనిపించేదని తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిం చాలని గ్రామస్తులు అనేకమార్లు ధర్నాలు చేశారని, తనకు వినతి పత్రాలు అందజేశారని పేర్కొన్నారు. బయో మైనింగ్ మిషన్ల ద్వారా చెత్త నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని, ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం మాట్లాడారని తెలిపారు. డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయని, డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.వరంగల్ నగర సమగ్ర అభివృద్ధిపై ప్రజా



ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరమైన ఓరుగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, మామునూరు ఎయిర్ పోర్టు, స్పోరట్స్ స్కూల్, ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఓరుగల్లులో జరుగుతున్నాయని, ఓరుగల్లు ప్రజలు ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని, విలీన గ్రామాలు వేగంగా ఎక్స్పాండ్ అవుతూ అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని అన్నారు. విలీన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నష్టపోయిన ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యటించి బాధితులకు అండగా నిలిచారని, ఇండ్లలోకి నీరు చేరిన వారికి 15 వేల రూపాయలు, రేషన్ అందించామని తెలిపారు. మేము నాయకులుగా కాదు ప్రజా సేవకులుగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ హైడ్రా మాదిరిగానే వరంగల్లో హైడ్రా తీసుకువస్తే ఆక్రమణకు గురైన చెరువులు, నాళాలు తొలగిపోయి వరంగల్ నగరం సేఫ్ గా ఉంటుందని అన్నారు. హైడ్రా తీసుకురావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. హైడ్రాపై కొంతమంది నేతలు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మలేదని, అసత్య ప్రచారాలు చేసే వారి చెంప చెల్లుమనిపించారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, నాయకులు, కార్యకర్తలు మడికొండ గ్రామస్తులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

### దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాల్లో నామినేషన్ స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి

### ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు దేవరొప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన 91 గ్రామపంచాయతీలు, 800 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కు సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు. 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర



ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామ పంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జా బితా, రిజర్వేషన్ల వివరాలను ప్రద ర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపు లుగా ఎవరిని అనుమతించరని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీక రణ, నామినేషన్ల పరిశీలన, అభ్య ర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# నేటి నుంచి మూడో విడత మండలాల్లో నామినేషన్లు

### ఆత్మకూరు,దామెర,నడికూడ, శాయంపేట మండలాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి



పరకాల, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లాలో మూడో విడతలో నాలుగు మండలా ల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం నుండి నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటుచేసి ఈ మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరిం చనున్నట్లు పేర్కొన్నారు. రెండో విడత ఐదు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మంగళవారంతో ముగియగా బుధవారం నుండి మూడో విడత మండలాలైన ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో 68 గ్రామపంచాయతీలు, 634 వార్డు స్థానాలు ఉండగా నామినేషన్ లో స్వీకరణ ప్రక్రియ బుధవారం మొదలవుతుంది. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగుతుంది. మూడో విడత మండలాల్లోని క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించారు.

### పదవీవిరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ టౌన్, డిసెంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించి పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ, సురేంద్ర, ఆర్.ఐ సతీష్, స్పర్జన్ తో పాటు,పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### డిసిసి అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న ఇనగాల



హనుమకొండ, డిసెంబర్ 2 ,మేజర్ న్యూస్ సూర్య: గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామక పత్రాన్ని ఇనుగాల వెంకట్రామిరెడ్డి అందుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జనగామ డీసీసీ అధ్యక్షులు లకావత్ ధనవంతి, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు: భూక్య ఉమ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు



## ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ
## పలువురున్యాయవాదుల రక్తదానం



వరంగల్ లీగల్ డిసెంబర్ 2: మేజర్ న్యూస్ (సూర్య): రక్త దానంతో ప్రాణాలనుకాపాడవచ్చని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,న్యాయ సేవ సంస్థ చైర్మన్ విబి నిర్మల గీతాంబా అన్నారు. వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్, వరంగల్ న్యాయ సేవ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణం లోని న్యాయ సేవ సదనంలో ప్రత్యేకించి న్యాయవాదుల కొరకు రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తలసేమియా, హిమోఫీలియా లాంటి రోగులకు రక్త దానం ఎంతో మేలు చేస్తుందని, రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని న్యాయవాదులకు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ సూచించారు. అనంతరం హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి. కె పట్టాభి రామారావు మాట్లాడుతూ రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడబడుతాయని, రక్తదా న ఆవశ్యకత గురించి ప్రచారం చేసి చొరవ తీసుకొని న్యాయవాదులచే కోర్టు ఆవరణలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం ఒక సేవా కార్యక్రమమే కాకుండా, మానవతకి ప్రతీకని న్యాయవాదులు న్యాయం కోసం పోరాడడంతో పాటు సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడం సమాజానికి మంచి సందేశం ఇస్తుందని అన్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వాహకులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ రక్తం కొరత తీవ్రంగా పెరుగుతున్న తరుణంలో థలసీమియా పిల్లలు,అత్యవసర శస్త్రచికిత్సలు, క్యాన్సర్, ప్రమాద బాధితులు ప్రాణాలు చేతిలో పెట్టుకొని రక్తానికై ఎదురు చూస్తున్నారని, మన దేహం నుంచి వెలువడే ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు వెలుగునిస్తుందని, రక్తం ఇవ్వండం ప్రాణాన్ని నిలబెట్టడం మానవత్వానికి ప్రతీకని అన్నారు.న్యాయవాదులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని రావాలని కోరారు.రక్తదానం చేసిన 60 మంది న్యాయవాదులకు ,పలువురు కోర్టు సిబ్బందికి పండ్లు పంపిణీ చేసి సర్టిఫికేట్లు ఇచ్చిఅభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్,సివిల్ జడ్జి సాయి కుమార్, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, రామలింగం, నారాయణ బాబు, ఉషా క్రాంతి, పూజ, నందికొండ రితిక, హారిక, వెంకట చంద్ర ప్రసన్న, వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, కోశాధికారి సిరిమల్ల అరుణ, కార్యదర్శి రేవూరి శశిరేఖ, హనుమకొండ బార్ మహిళా సంయుక్త కార్యదర్శి, వరంగల్, హనుమకొండ గ్రంథాలయ కార్యదర్శులు గుండ కిషోర్, వెంకట్,బార్ కార్యవర్గ సభ్యులు ఇజ్జెగిరి సురేష్, కళకోట్ల నిర్మల జ్యోతి, మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ,హన్మకొండ శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె కిషన్ రావు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గంధసిరి శ్రీనివాస్, మడిపల్లి ఆనంద్ గౌడ్,పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







### హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రంలో
# మహా అన్నప్రసాదం వితరణ

**భారీగా పాల్గొన్న మాలదారులు**
**అన్నప్రసాద వితరణ చేసిన మాజీ తాజా**
**కౌన్సిలర్ పూర్ణాచారి దంపతులు**



పరకాల, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పరకాల పట్టణ 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, హనుమకొండ, నడికూడ మండలాల నుండి భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించి, పూర్ణచారి కుటుంబాన్ని ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురు స్వాములు ,కన్న స్వాములు అయ్యప్పలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మందు బాబులకు
# అడ్డాగా మానేరు వంతెన



మల్హార్,డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్ర మైన తాడిచర్ల గ్రామ సరిహద్దుల్లో ఉన్న మానేరు వంతెన మందు బాబులకు అడ్డాగా మారిందనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు, రాకపోకలు సాగిస్తున్నా ఈ మానేరు బ్రిడ్జి మందుబాబులకు అడ్డా మారడంతో ప్రయాణికులు భయబ్రాంతులకు గురవుతున్నారు. బ్రిడ్జి పైన తాగి పారెసిన బీర్ సీసాలు కోకొల్లలుగా మందు బాటిల్లు దర్శనం ఇస్తున్నాయి. చీకటి చీకటి పడగానే మందు బాబులు సిట్టింగ్ చేస్తూ అర్ధరాత్రుల వరకు వంతెన పై హల్చల్ చేస్తున్నారు. పెద్దపల్లి – భూపాలపల్లి ఇరు జిల్లాల సరిహద్దు గా ఉన్నా తాడిచెర్ల – ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జి పై నుంచి తాడిచర్ల, మంథని కి మంథని నుంచి తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల వరుకు నిత్యం ప్రయాణికులు ప్రయాణం చేస్తారు. వంతెన పై మందు బాబుల హల్చల్ తో రాత్రి వేళలలో ప్రయాణికులు జంకుతున్నారు.

# బుద్ధారం సర్పంచ్ ఏకగ్రీవం

## సర్పంచ్ గా విడిదినేని శ్రీలత అశోక్



గణపురం,డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా విడిదినేని శ్రీలత అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగ్రామం బుద్ధారంలో సర్పంచ్ ,12 వార్డులు ఉన్నాయి వీటిలో సర్పంచ్ స్థానానికి గ్రామానికి చెందిన కొమురాజు అమృత భద్రయ్య, విడిదినేని శ్రీలత అశోక్ లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు.మంగళవారం కొమురాజు అమృత భద్రయ్య నామినేషన్ ఉపసంహరించడంతో ఒకే ఒక అభ్యర్థి విడిదినేని శ్రీలత ఏకగ్రీవం అయ్యారు.గ్రామంలో మొత్తం 12 వార్డులు ఉండగా 9 వార్డుల్లో ఒకే ఒక నామినేషన్ ఉండటంతో 9 వార్డుల్లో ఏకగ్రీవం అయ్యాయి.మిగతా మూడు వార్డుల కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గ్రామానికి చెందిన గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో గ్రామాన్ని గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయడంతో ఏకగ్రీవంగా పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు సహకరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఎమ్మెల్యే జి ఎస్ఆర్ సహకారంతో విడిదినేని శ్రీలత భర్త అశోక్ 2006 నుండి 5 సంవత్సరాల పాటు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి అనంతరం గ్రామం నుండి ఎంపీటీసీగా గెలుపొంది గత మండల పరిషత్ పాలకవర్గంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించారు.ఈ సందర్భంగా విడిదినేని శ్రీలత అశోక్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్, ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి కి సహకరించిన ప్రజలందరికీ, పార్టీ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్ సహకారంతో అందర్నీ కలుపుకొని పోతూ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

# కవులకు కళాకారులకు నిలయం ఓరుగల్లు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 2,మేజర్ న్యూస్ (సూర్య): కవులకు,కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలయమని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల కార్యాలయం లో ప్రపంచ మూడవ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు.జనవరి 2026, మూడో తేదీ నుండి 5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతి కేంద్రంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నట్లు ఈ సభలకు మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 150 మంది కవులు కళాకారులు వెళ్లడం గొప్ప విషయమన్నారు.క్షేత్రస్థాయిలో అంతరించిపోతున్న కలలకు జీవం పోయడం కళాకారులను కవులను ఆదరించడం చాలా గొప్ప విషయమని మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలల చాటి చెప్పే ప్రతి ఒక్క కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రచయితల సంఘం అధ్యక్షుడు

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి
## డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్
## మూడవ ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమరావతిలో జరిగే 3,వ ప్రపంచ తెలుగు మహాసభలకు జిల్లాలోని ఆహ్వానం అందిన రచయితలు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రచయితలు, కళాకారులు మహబూబాబాద్ జిల్లా రచయితల వేదిక అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, బాణాల వీరయ్య, నాల్లం శ్రీనివాస్, దైద ఉషారాణి, ఆరింపుల అనురాధ, మిట్టగడుపుల భరత్ పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

వేలేరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: మల్లికుదుర్ల, వేలేరు క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తుండగా ప్రక్రియను పరిశీలించారు. అప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్యను అదనపు కలెక్టర్ ఎన్నికల అధికారులను అడిగి తెలుసు కున్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు.



### వేలేరు కేజీబీవీలో సదుపాయాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

వేలేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. పాఠశాలలోని



విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు భోజనం వడ్డిస్తుండగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట వేలేరు తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు





ధర్మసాగర్ రూరల్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మంగళవారం ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి, పెద్ద పెండ్యాల క్లస్టర్ల పరిధిలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. రెండో విడత నామినేషన్ల



స్వీకరణలో రెండు రోజులపాటు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల పరిశీలకులు అడిగి తెలుసు కున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో హెల్ప్ డెస్క్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు. పరిశీలనలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రం పోలింగ్ స్టేషన్స్ పరిశీలన

### భూపాలపల్లి జిల్లా ఎన్నికల పరిశీలన అధికారి ఫణీంద్ర రెడ్డి ఐఏఎస్

టేకుమట్ల డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: రెండవ సాధారణ ఎన్నికలలో





భాగంగా రెండవ విడత నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న టేకుమట్ల క్లస్టర్ యందు నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి, పలు పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి జిల్లా ఎన్నికల పరిశీలన అధికారి ఫణీంద్ర రెడ్డి ఐఏఎస్ పరిశీలించారు. అనంతరం నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులను క్లస్టర్ గ్రామాలలో నామినేషన్ వేయడానికి అనుకూల వసతులు



ఉన్నాయ అని అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో ఎలాంటి ప్రాబ్లమ్స్ లేవని అభ్యర్థులు తెలిపారని, పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా ఎన్నికల పరిశీలనాధికారి ఫణిందర్ రెడ్డి ఐఏఎస్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్టేజ్ వన్ ఎలక్షన్ అధికారితో కూడా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత, ఎంపీ ఓ గౌడ సురేష్, సంబంధిత క్లస్టర్ పంచాయతీ కార్యదర్శులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణ కు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి



హనుమకొండ , డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమిడి వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1 లక్ష98 వేల ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా1 లక్ష30 వేల 49 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువ గా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం , కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం టీబీ ముక్త్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోటీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్ష లు నిర్వహి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కలెక్టరేట్ లో పట్టణ ఆరోగ్య కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం



చాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్ప టికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధి కారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ,ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాల వారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మడవెల్లి రవి నామినేషన్ దాఖలు



తొర్రూరు, డిసెంబరు2 ,మేజర్ న్యూస్ (సూర్య): మండలం వేములపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గుమ్మడవెల్లి రవి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... తనను గెలిపిస్తే గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ప్రజలు నన్ను సర్పంచ్ గా ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ గాని సైదులు, నాగిరెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందు లింగయ్య దడిగల రాజేష్ మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి పర్షయ్య తదితరులు పాల్గొన్నారు.





# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అను గుణంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళ వారం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జనగామ మండలం వడ్లకొండ, నర్మెట్ట మండలం నర్మెట్ట, మచ్చాపుడు, తరిగొప్పుల మండలం పోతారాం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెండవ విడత



నామినేషన్ ప్రక్రియను అలాగే హెల్త్ డిస్క్ లో అధికారుల పనితీరును ఈజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల విధులను నిర్వహిస్తున్న అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా ఏయే ఏయే పత్రాలను పరిశీలిస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. పత్రాల పరిశీలన వేగవంతంగా జరగాలని, హెల్ప్



డెస్క్ లో తగు సిబ్బందిని పెట్టుకొని నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఉండే సలహాలను నివృత్తి చేసి నామినేషన్ దాఖలు చేసేందుకు వారికి సహకరించాలన్నారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని



కలెక్టర్ సూచించారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత సమర్థవంతంగా నామినేషన్ ప్రక్రియ ను నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్ లను కూడా అందుబాటులో పెట్టుకోవాలని తెలిపారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్తగా అన్ని సరిగ్గా చెక్ చూసుకోవాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్లు ఎంపీడీవోలు, పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి



## సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురేస్తాం

## బిఆర్ఎస్ కు అభ్యర్థులు కరువయ్యారు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు - కొలను సంతోష్ రెడ్డి

### పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే - పగడాల కాళీ ప్రసాద్ రావు

గీసుగొండ డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్రం ఇచ్చిన నిధులతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి అన్నారు.2వ విడత సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరపున గీసుకొండ గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జన్నపు రెడ్డి భరత్ కుమార్,వార్డ్ మెంబర్ల అభ్యర్థులుగా పాకనాటి శ్రీకాంత్,కత్తి హేమలత,కోట ఏలియా,చాపర్తి స్వాతి,ముల్క సత్యనారాయణ,మైదం భవాని,కందికొండ ప్రదీప్,సుజాత,కోట అనిల్ తదితరులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ సమక్షంలో మండల నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.అంతకు ముందు గీసుగొండ గ్రామం గౌడ సంఘం కులదేవత శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా డా.పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు.సర్పంచ్ ఎన్నికలో దొంగల ముఠా పోటీ



చేస్తుందని వారినీ ఎదుర్కోవడానికి బీజేపీ తరుపున యువ కిషోరం భరత్ కుమార్ సర్పంచ్ గా పోటీ చేయడం అభినందనీయమన్నారు.ఓ వర్గంతో బి.ఆర్.ఎస్ చేతులు కలిపిందని,బిఆర్ఎస్ కు పోటీ చేయడానికి అభ్యర్థులు కరువయ్యారని ఆరోపించారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకువస్తూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందే దిశగా ఉం టుందన్న విషయం ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొంగర రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,పరకాల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఘట్టమ్మ పూజారులు



ములుగు రూరల్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : ములుగు గట్టమ్మ ప్రధాన పూజారులు, ఆదివాసి నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో నూతన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకపోడ్ నాయకులు ఎస్పీకి రానున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర నేపథ్యంలో గట్టమ్మ దగ్గర అవసరమైన ఏర్పాట్లను తెలిపారు. మేడారం జాతరకు బయలుదేరే భక్తులు ముందుగా గట్టమ్మ దేవాలయాన్ని దర్శించుకునే సంప్రదాయం ఉన్నందున రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక మార్గాల ఏర్పాట్లు చేయాల్సిన అవసరాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ జాతర కాలంలో ప్రభుత్వ-ప్రైవేటు బస్సులు, వ్యక్తిగత వాహనాల కోసం విడివిడిగా మార్గాల ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అలాగే గట్టమ్మ పరిసరాల్లో వీధిదీపాలు, త్రాగునీటి వసతులు, మరుగుదొడ్ల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామన్నారు. జాతర సమయంలో నిర్వహించే 'ఘట్టమ్మ ఎదురు పిల్ల పండగ' గురించి కూడా పూజారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి కొత్త సదయ్య, ఆకుల మొగిలి, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల రఘు, కొత్త రవి, అరిగెల రవి, చిర్రా రాజేందర్, కొత్త రాజ్కుమార్, చిర్రా మహేందర్, కొత్త నరేష్ పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలపరిచిన సుజాత ను గెలిపించండి

### టిఆర్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్



టేకుమట్ల డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంకలికోటపల్లి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింతల సుజాత రాములు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని, సర్పంచ్ అభ్యర్థి చింతల సుజాత రాములు కు నామినేషన్ పత్రాలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఐదుగురు వార్డు సభ్యులకు కూడా నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బీసీల కోసమే పుట్టిన మొట్టమొదటి పార్టీ టీ ఆర్ పీ అని మా పార్టీ ప్రధాన లక్ష్యం పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య, వైద్యం, సత్వర న్యాయం అందించటం. భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాల భూమి కల్పించడం మా సంకల్పం. బహుజనుల ఆశయాలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుంది. విద్య, వ్యాపారం, రాజకీయ, సామాజిక-ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే తప్పనిసరిగా టీఆర్పీ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరుతున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకటేష్, నాయకులు ఎస్.పీ.కే. సాగర్, ప్రణీత్, సయ్యద్ సలీం, మండల నాయకులు అఖిల్, అక్షయ్, అలాగే గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

### డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్

### పీసీసీ ప్రెసిడెంట్ నుంచి నియామకపత్రం స్వీకరణ



ములుగు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పేదలకు అందేలా అవగాహన కల్పిస్తానని డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా డీసీసీ అధ్యక్ష నియామకపత్రాన్ని అశోక్ స్వీకరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మంత్రి సీతక్క సారధ్యంలో పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేస్తూ రాబోయే అన్ని ఎన్నికల్లో సత్తా చాటేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేరుతున్నాయన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు లభిస్తాయన్నారు. కాగా, రెండోసారి తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు పీసీసీ అధ్యక్షునితోపాటు మంత్రి సీతక్కకు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

## 2 లక్షల ఎల్ వోసి అందజేసిన డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య): హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పొన్నం రాజయ్య కుమారుడు పోన్నం రంజిత్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన 2 లక్షల రూపాయల ఎల్ వోసినీ బాధిత కుటుంబసభ్యులకు మంగళవారం అందజేశారు.అడిగిన వెంటనే 2 లక్షల రూపాయల ఎల్ వోసి ఇచ్చిన బండ ప్రకాష్ ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ యూత్ మాజీ అధ్యక్షుడు పెసరు సారయ్య, మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్, ముదిరాజ్ మహాసభ మండల ఉపాధ్యక్షుడు పొన్నం నాగరాజు నాయకులు పిట్టల మల్లేష్, ఊరడి శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజ మహేష్



కన్నాయిగూడెం,డిసెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య ): దళారులకి, ప్రైవేట్ వ్యక్తుల మాయ మాటలు నమ్మి వడ్లను అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లను అమ్మి ప్రభుత్వ గిట్టుబాటు ధరతో పాటు బోనస్ పొందాలని మండలం తహసీల్దార్ యం. డి. సర్వర్, మండల వ్యవసాయశాఖ అధికారి ముంజ మహేష్ అన్నారు. మండలం కేంద్రంలోని గూర్రేవుల గ్రామంలో పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను మంగళవారం రోజున ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు మరియు కామన్ రకానికి 2369 తో పాటు సన్న రకానికి 500బోనస్ ప్రభుత్వం ఇస్తుందని, తేమ లేకుండా మంచిగా ఆరబెట్టిన తరువాత కేంద్రానికి తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, సెంటర్ ఇంచార్జి పూజారి వెంకటేష్,పూజారి నరేష్, చిట్టెం శ్రీనివాస్, మాదాసు రాజేందర్, మంగళారపు సత్యం మరియు తదితరులు పాల్గొన్నారు.



### వాజేడు- వెంకటాపురం, భద్రాచలం ప్రధాన రహదారిపై

# ఏర్పడిన గుంతలను పూడ్చాలి

### ములుగు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

వెంకటాపురం నూగురు డిసెంబర్ 2 సూర్య మెజర్ న్యూస్ : ములుగు జిల్లా వాజేడు వెంకటపురం మండలాలలో భద్రాచలం ప్రధాన రహదారి గుంతల మయమైందని వెంటనే పూడ్చి మరమతు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ములుగు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. వెంకటాపురంలో మండల అధ్యక్షులు రాయుడు జయరాజు అధ్యక్షతన జరిగిన ఎన్ హెచ్ ఆర్ సి. ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఇసుక క్వారీలు ఉన్న ప్రదేశంలో ఒకపక్క ఆదాయం వచ్చినప్పటికీ ప్రజలు బాధపడే





విధంగా రోడ్లు ఉండడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణించడానికి వీలు లేని స్థితిలో రోడ్లు ఉన్నాయని ఆయన అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ములుగు జిల్లా కలెక్టర్ ఈ అంశంపై ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఇలాంటి దుర్భరమైన రోడ్లపై పర్యవేక్షణ చేయకుండా, మరమ్మత్తు కోసం ప్రభుత్వానికి రిపోర్ట్ చేయకుండా జాప్యంగా వ్యవహరించే రోడ్డు భద్రత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం అధికారులు పనిచేయాలని, ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సుభాషిని, మండల ప్రధాన కార్యదర్శి పద్మ, వాజేడు, వెంకటాపురం మండల నాయకులు లూర్దు రాజు, రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు గడ్డం వినయ్ బిఆర్ఎస్‌లో చేరిక

ఏటూరునాగారం, డిసెంబర్ 2,మేజర్ న్యూస్, సూర్య : మండల కేంద్రానికి చెందిన యువకుడు గడ్డం వినయ్ బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వినయ్ చేరగా జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యువత కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ చూపుతున్న నిబద్ధతను చూసి యువత పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతను ఉద్యోగాల పేరిట, పథకాల పేరిట మోసం చేసిందన్నారు. అందువల్ల యువత భవిష్యత్తు బిఆర్ఎస్లోనే సురక్షితమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కాజా పాషా, కూనూరు అశోక్, కోనేరు నాగేశ్, ఎం.డి. వలీబాబా, వెంకట రామ నర్సయ్య, సఫియా, సర్దార్ పాషా, దన్నపునేని కిరణ్, కాళ్ల రామకృష్ణ, బాస పుల్లయ్య తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పైల్స్ సమస్య ఉన్నవారికి సింధూర హాస్పిటల్ లో ఉచిత ఓపి సేవలు




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 02,మేజర్ న్యూస్(సూర్య): నవంబర్-20, ప్రపంచ పైల్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని ముక్తి లేసర్ పైల్స్ క్లినిక్ వారు ప్రజల ఆరోగ్య అవగాహన కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సింధూరా హాస్పిటల్ ఆధ్వర్యంలో పైల్స్ పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.మంగళవారం నిర్వహించిన ఈ ర్యాలీ సింధూరా హాస్పిటల్ నుండి ప్రారంభమై శివునిపల్లిలోని వివేకానంద విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి బస్టాండ్ వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా ముక్తి లేజర్ పైల్స్ క్లినిక్ అధినేత సీనియర్ సర్జన్ డా. కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా మరింత మంది ప్రజలు పైల్స్పై సరైన సమాచారం తెలుసుకొని సమయానికి చికిత్స పొందగలరని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదీన పైల్స్ సమస్యతో బాధపడే వారికి సింధూర హాస్పిటల్ లో ఉచితంగా ఓపి సేవలు అందించబడనున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయలని కోరారు. అనంతరం సింధూరా హాస్పిటల్ డాక్టర్ సింధూరా మాట్లాడుతూ చాలా మంది మహిళలు సిగ్గు, భయం వల్ల పైల్స్ తో మౌనంగా బాధపడుతున్నారన్నారు. అటువంటి వారు ధైర్యంగా ముందుకు వచ్చి వైద్యులను సంప్రదించి, పైల్స్ సమస్య నుంచి విముక్తి పొందాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సుధాకర్ కల్పగిరి,డాక్టర్. కిషన్ రాజు, డాక్టర్. కరుణాకర్ రెడ్డి, ప్రశాంత్, రవితేజ సిబ్బంది పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో లింక్ లపై అప్రమత్తంగా ఉండండి




## ఓఎస్డీ శివం ఉపాధ్యాయ

## ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ ఆవిష్కరణ

ములుగు క్రైమ్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా లక్ష్యంగా పంపించే లింక్ లపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తెలియని లింక్ లను ఓపెన్ చేయొద్దని ఓఎస్డీ శివం ఉపాధ్యాయ సూచించారు. మంగళవారం ములుగులోని సైబర్ కార్యాలయంలో సైబర్ క్రైం డీఎస్పీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ, సమ్మక్క సారలమ్మ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫ్రాడ్ కా ఫుల్స్టాప్ లో భాగంగా ఆరు వారాల సైబర్ అవేర్నెస్ క్యాంపెయిన్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ.. వ్యక్తిగత సమాచారమైన పాస్వర్డ్ లు, బ్యాంకు వివరాలు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అపరిచిత లింగ్ లను ఉపయోగించరాదన్నారు. ఎలాంటి డిజిటల్ అరెస్ట్ లు ఉండవని, ఎవరైనా డిజిటల్ అరెస్ట్ పేరిట ఫోన్ చేస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు.

సైబర్ నేరగాళ్ల వల్ల మోసపోతే వెంటనే www.cybercrime.gov.in వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేయాలని, క్రైమ్ పోలీసులకు, సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ నందిరాం, ములుగు సీఐ దారం సురేష్, సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ సబ్ -రిజిస్ట్రార్ రఘురాం, మెడికల్ కాలేజీ అధ్యాపకుడు డాక్టర్ జీవన్ చంద్ర, సైబర్ క్రైమ్ స్టాఫ్ శ్రీకాంత్, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాట్లు

### ఆలయాన్ని పరిశీలించిన స్థపతులు



గణపురం రూరల్ డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు కట్టపై ఉన్న శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆలయాన్ని స్థపతి శిల్పి వెంకటేష్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ రూ. కోటితో ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణముగా ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు, జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ రేగురి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ లో ద్వితీయ బహుమతి

### జిల్లా స్థాయిలో గీసుగొండ విద్యార్థిని ప్రతిభ



గీసుగొండ డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఫేర్ లో గీసుగొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి తిక్క ఇందు ద్వితీయ బహుమతి సాధించడంతో పాఠశాల ఎచ్ఎం సుభాష్ విద్యార్థిని,గైడ్ టీచర్ గా వ్యవహరించిన సబిత ను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఎచ్.ఎం మాట్లాడుతూ నవంబర్ 27 నుండి 29 వరకు తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఫేర్)లో జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కు చెందిన150 పాఠశాలలు పాల్గొన్నాయని అందులో గీసుగొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన తిక్క ఇందు అనే విద్యార్థి హెల్త్ అండ్ హైజినిక్ అనే అంశంపై ద్వితీయ బహుమతి పొందినట్లు తెలిపారు.

# జన సమూహంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ల్యాధా శ్యామ్ రావు

జెడి మల్లంపల్లి నవంబర్ 2(సూర్య మేజర్ న్యూస్) మల్లంపల్లి మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థి ల్యాదశ్యామ్ రావు గారు నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు అంగడి సెంటర్ లోనే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించిన ఎన్నికల సమరం మంత్రి సీతక్క గారి ఆశీస్సులతో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సాయ సహకారాలతోఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలుమంగళవారం మల్లంపల్లి మేజర్ గ్రామపంచాయతీ నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా లాగే శ్యామ్ రావు గారు మరియు 12 మంది వార్డు సభ్యులు నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో అంబేద్కర్ గారికి పూలమాలవేసి అక్కడి నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీని ప్రారంభించారువారి వెంట ములుగు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ గారు మరియు బొక్క సత్తిరెడ్డి గారు ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి గారు గ్రామపంచాయతీ కార్యాలయమునకు వారి వెంట నడిచి నామినేషన్ పత్రాలను గ్రామపంచాయతీలో దాకాలు చేసినారు ఈ సందర్భంగా వంగా రవి యాదవ్ మాట్లాడుతూప్రజల మధ్యలో ఉంటూ ప్రజల బాగోగులను చూసుకుంటూ ఊరు అభివృద్ధి ధ్యేయంగా నడుచుకుంటాడని కాంగ్రెస్ పార్టీలో శ్యామ్ రావు గారు క్రియాశీలకసభ్యులుగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించాడు మరియు ఆరె క్షత్రియ ములుగుములుగు జిల్లా అధ్యక్షుడిగా సేవలందించాడు నిత్యం ప్రజలతో ఉండే వ్యక్తి గనుక ఈ అవకాశం ఇచ్చినారు అనిఅన్నారు ల్యాదశ్యామ్ రావు గారినిఅత్యధిక



మెజార్టీతో గెలిపించాలని రవి యాదవ్ గారు కోరారుఈ కార్యక్రమంలో ములుగు సహకార సంఘం అధ్యక్షులు ఒక సత్తిరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కొండమ్ రవీందర్ రెడ్డి గార్లతో పాటుగా మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 02 మేజర్ న్యూస్: జిల్లాలో పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రతి గ్రామ, మండలం, ప్రధాన రహదారుల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, ఆలస్యం జరిగితే కారణాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడొద్దని క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరీక్షించాలని తెలిపారు.మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని జాతరకు అనుసంధానం చేసే రోడ్ల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ఎవరైనా కాంట్రాక్టర్ పనుల విషయంలో అలసత్వం వహిస్తే వారిని తొలగించి వేరొక కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి తో పాటు ఇతర ఇంజనీరింగ్ శాఖలతో మళ్ళీ ఒక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా



ప్రణాళిక, ప్రణాళికేతర, డిఎంఎఫ్టి, ఎస్టీ ఎస్డిఎఫ్, ఎస్సి ఎస్డిఎఫ్, ఆర్డీఎఫ్, బిల్డింగ్స్, సి ఆర్ ఐ ఎఫ్, ఎల్ డబ్ల్యు ఈ ద్వారా 578.71 కోట్లతో 38 పనులు చేపట్టామని, వాటిలో 7 పనులు పూర్తి కాగా,16 పనులు పురోగతి లో ఉన్నాయని,15 పనులు ప్రారంభంకాలేదని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, సీపీఓ బాబూరావు, ఆర్ అండ్ బి డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ పరామర్శ



చిట్యాల, డిసెంబర్ 2 మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోడెల సమ్మయ్య ఆదివారం రాత్రి మృతి చెందగా సోమవారం మండల కేంద్రంలో ఆయన పార్థివ దేహానికి మాజీ శాసన సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి నివాళులు అర్పించారు. ఆయన మృతి భారతి కిసాన్ సంగ్ కు తీరని లోటని అన్నారు. సమ్మయ్య మృతి పై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితుడు మృతి చెందడపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయ కులు చింతల రమేష్, జన్మే యుగంధర్, కోడెల రాజమల్లు, సదానందం, రాయిని శ్రీకాంత్, పగడాల ఐలయ్య, ఉప్పుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## నగరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## సర్పంచ్ అభ్యర్థి ఆవుల పోచమ్మ రవి



గణపురం రూరల్, డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: నగరంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నగరంపల్లి సర్పంచ్ అభ్యర్థిని ఆవుల పోచమ్మ రవి అన్నారు. గ్రామంలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాలనీలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామని నగరంపల్లికి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని పోచమ్మ రవి అన్నారు. సర్పంచిగా అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవ చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉద్యమకారుల హర్షం

గీసుగొండ డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య): ఉద్యమకారుల పట్ల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సానుకూలంగా స్పందించడంతో పాటు అండగా ఉంటానని భరోసా ఇవ్వడం పట్ల గీసుగొండ మండల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని,ఈ ప్రభుత్యం కూడా కాలయపన చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గంగుల రమేష్, గుర్రం రఘు,పోలెబోయిన ప్రభాకర్,లకిడే రామరావు,సాంబంయుర్తి,గాదేరాజు తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



## శ్రీ సాయిబాబా దేవాలయం

## చైర్మన్ ప్రభాకర్

ఏటూరునాగారం. డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో దత్త పౌర్ణమిని పురస్కరిం చుకొని బుధవారం రోజున ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఉచిత కంటి పరీక్షలు, సర్జరీలను నిర్వహిస్తున్నట్లు, ప్రజలం దరూ సద్వినియోగం చేసుకో వాలని సాయిబాబా దేవాల యం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే సాయి బాబా దేవాలయం నుండి సబ్ డివిజన్ ప్రజలు ప్రతి నెల ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 502 మందికి శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి యొక్క సహకారంతో సర్జరీ నిర్వహించామన్నారు. నేడు జరిగేటువంటి కంటి పరీక్షలలో సర్జరీ నిర్ధారణమైన వారికి భోజన వసతి కల్పించి ప్రత్యేక బస్సులో ఏ ఒక్క రూపాయి లేకుండానే హైదరాబాదులోని శంకర ఐ హాస్పిటల్ దగ్గరికి తీసుకెళ్లి ఆపరేషన్లు నిర్వహిస్తామని పెండ్యాల ప్రభాకర్ తెలిపారు.

## విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించడానికి

# పలు అంశాలపై ప్రతిభ పోటీలు

- ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్
- ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన





నెల్లికుదురు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించడానికి పలురకాల ప్రతిభ పోటీలు ఉపయోగపడతాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు నవీన్‌సాయి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకుకు సంబంధించిన ఖాతాలు తెరవడం,ఖాతాను వినియోగించడం, ఈమధ్య విపరీతంగా పెరిగిపోతున్న సైబర్ నేరాలనుఅరికట్టడంలో విద్యార్థుల పాత్రను వివరించారు. ఆర్థిక అక్షరాస్యత ముఖ్య ఉద్దేశాన్ని వాణిజ్యశాస్త్ర ఉపాధ్యాయుడు తుమ్మల సతీష్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు విజ్ఞాన పరమైన వివిధ అంశాలైనటువంటి వ్యాసరచన పోటీలు, చెకుముకి, బొమ్మలు గీయడం, ఉపన్యాసించడంవంటి వివిధ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల అన్నదానం కొరకు రూ.5116 వేల విరాళం

- మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న



నర్సింహులపేట,డిసెంబర్ 02 సూర్య మేజర్ న్యూస్. నర్సింహులపేట గ్రామ అయ్యప్ప స్వాముల అన్నదానానికి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న రూ.5,116ల విరాళాన్ని అయ్యప్ప కమిటీ ప్రతినిధులకు మంగళవారం అందజేశారు. అంతకు ముందు అయ్యప్పల కుటీరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కుటీర ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను సత్కరించారు. విరాళం అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఆలయ గురుస్వాములు మొగలగాని యాదగిరి,కల్లెడ మధు,అనుమాండ్ల వెంకటరెడ్డి,బండి రమేష్,ఏరనాగి రమేష్ ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభాపతి సిరికొండ



శాయంపేట, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని జోగంపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకుడు ఏదుల జనార్ధన్ కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మార్క సుదర్శన్, ఏదుల ఆగయ్య,బుస కొమురయ్య, లక్కం రాజు, కొండ సత్యం,లక్క మల్లయ్య, గుర్రం రవీందర్, పొడి శెట్టి గణేష్, పల్లబోయిన సారయ్య, గజ్జి శంకర్,దూదిపాల జోగి రెడ్డి,అరికిల్ల విజయ్, మార్గ వీర ప్రతాప్, బూర విజయ్, గడల మధు, బగ్గి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో తండాలు అస్తవ్యస్తం

- అవకాశం కల్పిస్తే తండాలు అభివృద్ధి చేసి చూపిస్తా
- కాశ్య తండాసర్పంచ్ అభ్యర్థి





నెల్లికుదురు డిసెంబర్2 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా మండలంలోని కాశ్య తండాసర్పంచ్ అభ్యర్థిగాబిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బోడ నర్సింహనాయక్ మంగళవారం కాశ్య తండా గ్రామ శివారు ధర్మ తండాలో తన ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గతంలో కాంగ్రెస్ పరిపాలించినప్పుడు తండాలుఏ దుస్థితిలో ఉన్నాయి, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మన తండాలు ఎంత అభివృద్ధి చెందాయని ప్రజలకువివరిస్తున్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి రైతులకు అన్ని కష్టాలే ఉన్నాయని తండావాసులు తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే తండాలను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు హుస్సేన్, కీమా,వార్డు సభ్యులు రవీందర్,బోడ అశోక్,బాలు, వెంకన్న, వీరన్న,సోనీ,రాంజీ,వినోద,రవీందర్,మంగ్లీ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపుకు వంగరలో ప్రత్యేక శిబిరం



భీమదేవరపల్లి, డిసెంబర్ 02(మేజర్ న్యూస్ సూర్య): వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వాసెక్టమీ శిబిరం విజయవంతంగా ముగిసింది. మొత్తం 17 మంది పురుషులకు వాసెక్టమీ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు హనుమకొండ డిఎంహెచ్వో డా. అల్లం అప్పయ్య తెలిపారు. కుటుంబ నియంత్రణ సేవలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడం, పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శిబిరం నిర్వహణలో సర్జన్ డా. కృష్ణరావు ప్రత్యేక సహకారం అందించినట్లు చెప్పారు. స్థానిక ప్రజలు, పీహెచ్సీ సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం వల్ల శిబిరం విజయవంతంగా ముగిసిందని డిఎంహెచ్వో అన్నారు. గ్రామీణ ప్రజల్లో కుటుంబ నియంత్రణపై అవగాహన పెంచడంలో ఇలాంటి శిబిరాలు కీలకంగా మారుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. రెహమాన్, డా. రుబీనా, ప్రసన్న కుమార్, అశోక్, సూపర్వైజర్ మోహన్, హెడ్ నర్స్ అరుణ కుమారి, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక




చెన్నారావుపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య. అమీనాబాద్ బి ఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సింగర బోయిన కుమారస్వామి చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిర అశోక్, మండల కిషన్ సెల్ అధ్యక్షులు కర్దూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమంతో బీసీల సత్తా చాటాలి

## - చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు



హసన్పర్తి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య). బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలాడుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలపై బీసీ జేఏసీ యుద్ధభేరి మోగించింది. ఈక్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో హన్మకొండలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ లు హాజరై చేలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆ రెండు పార్టీలపై ఆయన యుద్ధం ప్రకటించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీల బీసీ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,బీసీ సమాజం ముందు రెండు పార్టీలను దోషులుగా నిలబెడతామన్నారు. బీసీ రిజర్వేషన్లు వచ్చుడో, కాంగ్రెస్ బిజెపి, పార్టీలను భూస్థాపితం చేసుడో అనే విధంగా ఉద్యమ కార్యాచరణను రూపొందించినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభలతో పాటు, స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలని ఆయన కాంగ్రెస్, బిజెపి పార్టీలను డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమంతో బీసీ సమాజమంతా తమ గర్జనను వినిపించేందుకు సిద్ధంగా ఉండాలని ఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, డాక్టర్ సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి గౌడ్,దొడ్డపల్లి రఘుపతి,తమ్మేలా శోభరాణి,మాదం పద్మజ దేవి,తెల్ల సుగుణ,పల్లెపు సమ్మయ్య, అమరావది సారంగపాణి, చిర్ర సుమన్ గౌడ్, కరుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవాలు పెంచేందుకు
# గర్భిణీలకు అవగాహన కల్పించాలి

## - డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ బి రవి రాథోడ్

మహబూబాబాద్ డిసెంబర్02మేజర్ న్యూస్ (సూర్య): సాధారణ ప్రసవాలు పెంచేందుకు ఆశావర్కర్లు గర్భిణీలకు అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. మంగళవారంఆశ డేను పురస్కరించుకుని జిల్లాలోని ఆశ వర్కర్లు సేవలను గుర్తిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఒక ప్రత్యేక జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ముందుబాటుగా వ్యవహరిస్తూ, గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను చేరవేయడంలో అత్యంత ముఖ్యమైన భూమిక పోషిస్తున్నారని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎఎన్ సి చెక్అప్స్, రక్తపరీక్షలు, హీమోగ్లోబిన్ పరీక్షలు, బి.పీ పరీక్షలు, అల్ట్రాసౌండ్ వంటి సేవలను సమయానుకూలంగా అందించేందుకు ఆశలు కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంతేకాకుండా జబ్బులు, ప్రమాద సూచనలు, అనీమియా, హై రిస్క్ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో సిజేరియన్ శాతం తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచేందుకు గర్భిణి స్త్రీలకు సరైన అవగాహన ఇవ్వాలని తెలిపారు. ప్రసూతి సేవలు అందిస్తున్న పిహెచ్ సిలు,సిహెచ్ సి లో డెలివరీ పాయింట్లు బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో వందశాతం టీకాకరణ సాధించేందుకు ఆశలు కృషి చేయాలని ఆదేశించారు. పిల్లల్లో పోషకాహార లోపం రాకుండా రియల్ టైమ్ మానిటరింగ్ చేయాలని, గర్భిణులకు ఐఎఫ్ఎ టాబ్లెట్లు, కాల్షియం, పోషకాహార మార్గదర్శకాలను తప్పకుండా అందించాలని అన్నారు. బీపీ,షుగర్, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాదుల ల నియంత్రణ కోసం 30 ఏళ్లు పైబడిన ప్రతి వ్యక్తికి స్క్రీనింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని సూచించారు. ఎన్ సి డి రిజిస్టర్‌ను అప్డేట్ చేయడం, రెగ్యులర్ ఫాలోఅప్ చేయడం, మందుల సమయానుకూల సరఫరాను నిర్ధారించాలన్నారు. జిల్లాలో చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శిశువులు, వృద్ధులు, గర్భిణులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి,వెచ్చని బట్టలు ధరించడం,రాత్రి వేళలు బయట తిరగక పోవడం,వేడి ఆహారం తీసుకోవడం వంటి సూచనలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని రియల్ టైమ్‌లో నమోదు చేయడం,పోర్టల్ డేటా అప్‌డేట్ చేయడం,హౌస్-హోల్డ్ సర్వే ఖచ్చితత్వం పాటించడం వంటి అంశాల్లో ప్రతి ఆశ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారయన, డా.నాగేశ్వర్ రావు,డిప్యూటీ డెమో కే.ప్రసాద్, కే.వి.రాజు హెల్త్ ఎద్యుకేటర్ ,రామకృష్ణ హెచ్.ఇ.ఒ.,నిలోహణ డి.పీ.ఒ, సౌమిత్ డి.డి.ఎం , సక్కుబాయి ఇంచార్జి డి.ఫై.హెచ్.యెన్.ఒ, వైద్య అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిద్రలోనే తుదిశ్వాస విడిచిన వరిపెల్లి యాకయ్య

## - యాకయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి పులివెంకన్న





నెల్లికుదురు డిసెంబర్2 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికిచెందిన వరిపెల్లి యాకయ్య సతీమణి ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురై మంగళ వారం తెల్లవారుజామున వరిపెల్లి యాకయ్య గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. యాకయ్య పార్దివదేహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లతోకలిసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంకన్న పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరిపెల్లి పూర్ణచందర్, రత్నపురం యాకయ్య, ఆకుల కొమురయ్య,నరసయ్య, గడ్డం అరుణ్ కుమార్,చట్ల యాకయ్య, ఓరి పెల్లి వెంకటేష్ ఉన్నారు.

# బచ్చన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా గంధమల్ల ఆనంద్ నామినేషన్



బచ్చున్నపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చున్నపేట ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి మాజీ సర్పంచి గందమల్ల ఇస్తారి కుమారుడు గంధముల ఆనంద్ మాట్లాడుతూ ఇంతకుముందు చేసిన మా నాన్న అనుభవంతో సంక్షేమ పథకాలు నిరుపేదలకు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని. నిత్యం గ్రామంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసి తనకు ఓటు వేసి ప్రజలను గెలిపించాలని వేడుకుంన్నారు. ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలియజేశారు.

# ముల్కనూర్ స్నేహితుల ఉదారత్వం



భీమదేవరపల్లి, డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): ముల్కనూరు గ్రామానికి చెందిన మాడుగుల బిక్షపతి కిడ్నీ సమస్యతో తీవ్ర అనారోగ్యానికి లోనవుతున్న విషయం తెలిసిన వెంటనే ముల్కనూర్ హైస్కూల్ 1986-87 బ్యాచ్ స్నేహితులు ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. బిక్షపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందించారు. ఈ సందర్భంగా స్నేహితులు బిక్షపతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అవసరమైతే భవిష్యత్తులో కూడా చేయూత అందించేందుకు సిద్ధంగా ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గిరబోయిన కొమురయ్య, మాడుగుల శ్రీనివాస్, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, సంపత్, ప్రభాకర్, రవీందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- బిఆర్ఎస్ నుండి కాంగ్రెసులో చేరికలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ చర్యలు ఉల్లంఘించి టికెట్ రాకున్నా సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ రాని అభ్యర్థులకు పార్టీలో ఎప్పటికీ గౌరవ స్థానం ఉంటుందని తెలిపారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,నాయకులు గురుపాల్ రెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి, మహిళ నాయకురాలు గిర్వాణి, కొమ్మినేని సతీష్, జెట్టి ఆజాద్ చంద్రశేఖర్, గుమ్మడవెల్లి పర్వయ్య,బాలాజీ, దుండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంగర గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ



భీమదేవరపల్లి, డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): వంగర పివి రంగారావు బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్సీ సురభి వాణి దేవి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడిన ఆమె, ఉన్నత విద్య ద్వారా జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఫార్మాక్, ఫైన్ ఆర్ట్స్ కళాశాలల్లో బాలికలకు ఫీజు మినహాయింపు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యాలయంలోని ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్‌ల అభివృద్ధి కోసం అవసరమైన టేబుళ్లు, స్టూల్స్‌ను అందజేస్తానని పీవీ ప్రభాకర్ రావు ప్రకటించారు. విద్యా సదుపాయాల మెరుగుదలకు సహకరిస్తున్నందుకు గురుకులం ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, ప్రభాకర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వి. మదన్‌రావు, శరత్ రావు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ దిశగా రెండు గ్రామపంచాయతీలు

- దొనకొండ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల శ్రావణి సురేష్
- లక్ష్మీపురం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి నల్ల ఆంజనేయులు



దంతాలపల్లి,డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీలో సర్పంచి ప్రథమ పౌరుడు ఒకసారి ఎన్నికైతే ఐదేళ్లపాటు ఆ హోదాతో పాటు ప్రోటోకాల్ ప్రకారం పంచాయతీలో నిర్వహించే చిన్న సమావేశం నుంచి దేశ ప్రధానమంత్రి సభలకు ఆయనకు ప్రాధాన్యం ఇస్తారు.ఇంతటి ప్రాధాన్యం ఉన్న స్థానం సాధించడానికి అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల్లో నిలుచుంటారు. అయితే దంతాలపల్లి మండలంలో రెండు గ్రామపంచాయతీ ఓటర్లు మాత్రం ప్రథమ పౌరులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ముందుకు అడుగు వేస్తున్నారు. గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు నామినేషన్లు వేసి బరిలో ఉండి డబ్బు, మద్యం ఖర్చుపెట్టి, కొన్ని కుటుంబాల మధ్య గొడవలకు దారిదీసి, ఓడిపోయిన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి బాధపడటం ఇష్టం లేదని, ఓటును మందు,డబ్బుకు అమ్ముకోకుండా ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో గ్రామంలో ఏదో ఒక అభివృద్ధి పనిని చేపట్టేటువంటి వ్యక్తికి మద్దతు ఇచ్చి ఏకగ్రీవం చేసుకోవడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చేటువంటి నిధులు కూడా గ్రామానికి వస్తాయని వినూత్నంగా గ్రామ ప్రజలు ఆలోచిస్తున్నారు. గ్రామస్తులందరూ సమావేశమై గ్రామాల అభివృద్ధిపై చర్చించి ఎలాంటి గొడవలు లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారు. పోటీ లేకుండా ఒక్కొక్కరిని నామినేషన్లు వేస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి కృషి చేస్తున్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో స్థానికులు అంతా ఒక తాటిపైకి వచ్చి తమకు కావలసిన అభ్యర్థిని ఎంచుకున్నారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి నల్ల ఆంజనేయులు సర్పంచ్, కోడి స్వామిని ఉపసర్పంచి అభ్యర్థిగా నిర్ణయించుకున్నారు. దొనకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆవుల శ్రావణి సురేష్ ని సర్పంచి అభ్యర్థిగా ఏకగ్రీవం కొరకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఈ రెండు గ్రామాల్లో సర్పంచ్, వార్డులకు సంబంధించి సైతం ఒక్కొక్కరే సభ్యులు నామినేషన్ వేయడం గమనార్హం.



# గట్లనర్సింగాపూర్ సర్పంచ్ పోటీలో చిట్యాల శిరోమణి



భీమదేవరపల్లి, డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న చిట్యాల శిరోమణి గెలుపు బాటలో దూసుకెళ్తున్నారు. ప్రజలతో మమేకమై గడప గడప తిరుగుతూ వారి సమస్యలను వివరంగా తెలుసుకుంటూ, గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ, రహదారులు, సీసీ రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి నైపుణ్య శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామంలో సీసీ కెమెరాలు, మహనీయుల విగ్రహాలు, ప్రజా గ్రంథాలయం ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల్లో డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు, రోడ్ల ఇరువైపులా చెట్లు నాటడం, ప్లాస్టిక్ నిషేధం వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ఇంతకు ముందు గ్రామ పంచాయతీలో వార్డ్ సభ్యురాలిగా పనిచేయడంతో గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, పార్టీలకు అతీతంగా ప్రజల సేవే ధ్యేయంగా పనిచేస్తానని శిరోమణి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానన్న నమ్మకం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి తమ విలువైన ఓటు తనకు అందించాలని గ్రామస్తులను కోరారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం జోజిపేట నారాయణ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాదావత్ భరత్, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ ల ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భుక్య రవీందర్ నాయక్, ములుక సాంబయ్య కవి, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, ఆంధ్ర బాలజోజి, సాదు నర్సింగరావు, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, గుగులోతు స్వామి నాయక్, ప్రభాకర్, రాస మల్ల సతీష్, గొడిశాల సురేందర్, కంకల రాజు, కంది గడ్డ తండా గ్రామ అధ్యక్షులు మాలోతు పాప, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను కలిసే పనిని,సన్నాహక సమావేశలు,

# ముమ్మరం చేసిన కాంగ్రెస్ పార్టీ

**- కష్టపడుదాం మనోళ్లను గెలిపిద్దాం**

**- మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్**



లింగాలఘణపురం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : పంచాయతీ ఎన్నికల్లో బాగా కష్టపడుదామని, మనోళ్లను గెలిపించుకుందామని కాంగ్రెస్ శ్రేణులకు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం లింగాలఘణపురం మండలం లో పర్యటించి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గుమ్మడివెల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిటకోరు సంపంత్ అభ్యర్థిత్వానికి మద్దతుగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు : అనంతరం సిరిపురం బిఆర్ఎస్ నాయకులు శివ్వి రవి, తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు మూటకూరు శ్రీనివాస్, మరియు నాయకులు రాజు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ నాయకులు దుర్గాప్రసాద్, మరికొంతమంది నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.మండలం కేంద్రం లోని జీడికల్ , రామచంద్రా గూడెం, గుమ్మడివెల్లి గ్రామంలో పర్యటించిన లింగాలఘణపూర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిడికల్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి కొండబోయిన రజిత గారి అభ్యర్థిత్వానికి మద్దతుగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. అనంతరం రామచంద్రా గూడెం పర్యటించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినా సన్నాహక సమావేశం లో దిశనిద్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివ కుమార్, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు పాల్గొన్నరు.



## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు



దంతాలపల్లి,డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): బిఆర్ఎస్ దంతాలపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ కాంగ్రెస్ నిక్కారసైన యువనేత కందుకూరి మహేష్,టీం బిఆర్ఎస్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మండల కేంద్రానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం మహేష్ గారు మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో కట్టుబడి పార్టీలో పని చేసిన మాకు నేడు కాంగ్రెస్ పార్టీలో సరియైన గుర్తింపు లేక పోవడం చాలా బాధాకరం అన్నాడు. దంతాలపల్లి గ్రామ అభివృద్ధికి కోసం కెసిఆర్ అభివృద్ధి పనులను చూసి బంగారు తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తానని,ఈ చేరికకు సహకరించిన బిఆర్ఎస్ దంతాలపల్లి నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సేను రాజేష్,వీరబోయిన కిషోర్,భూతం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళెం గ్రామ పంచాయతీపై బీఆర్ఎస్ జెండా ఎగరాలి

**- మండల ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి**



లింగాలఘణపురం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : కళ్ళెం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా కృషి చేసి సత్తా చాటాలని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కళ్లెం గ్రామ బీఆర్ఎస్ అభ్యర్థి బండ శోభ చంద్రమౌళి గెలుపు పై దిశానిర్దేశం చేశారు. గండి యాదగిరి మాట్లాడుతూ గ్రామ స్థాయి సమస్యలు అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ప్రజల్లో నమ్మకాన్ని ఏర్పరచాలి.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లో వెళ్లేటట్టు చేయాలి.బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ నాయకుడిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్లెం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ శోభ చంద్రమౌళి గారిని మరియు వార్డ్ మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి బిఆర్ఎస్ సైనికులకు దిశనిర్దేశం చేశారు.

# డాక్టరేట్ అందుకున్న జిల్లా

# యువజన క్రీడల అధికారిని జ్యోతి

మహబూబాబాద్ డిసెంబర్ 02మేజర్ న్యూస్ (సూర్య): గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ హైదరాబాద్ ఇండియా వారు నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్ భారత్ పురస్కార్ 2025 మరియు డాక్టరేట్ ను జిల్లా యువజన మరియు క్రీడల అధికారిణి ఓలేటి జ్యోతి అందుకున్నారు.



మంగళవారం అంతర్జాతీయ వాణిజ్యం, సామాజిక ప్రభావం మరియు స్థిరమైన అభివృద్ధిలో ఉద్భ విస్తున్న అవకాశాలను చర్చించడానికి భారతదేశం అంతటా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, న్యాయ నిపుణులు, ఆరోగ్య నిపుణులు మరియు సాం స్కృతిక నాయకులను జిహెచ్ ఆర్ టి ఇండియా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఆఫ్ఘనిస్తాన్ యాక్టింగ్ కాన్సుల్ జనరల్ గౌరవనీయ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు, ఆయన దేశాల మధ్య కొన సాగుతున్న సహకారం మరియు సద్భావనను హైలైట్ చేశారు. సమ్మిళిత నాయకత్వం మరియు సామాజిక గుర్తింపును ప్రోత్సహించడంలో జిహెచ్ఆర్టి ప్రయత్నాలను ప్రశంసిం చారు. ప్రతిష్టాత్మక ఉత్తమ్ భారత్ పురస్కార్ 2025ను విభిన్న రంగాలలో వారి ఆదర్శప్రాయమైన కృషికి అత్యుత్తమ వ్యక్తులకు ప్రదానం చేశారు. ఇందులో జిల్లాకు చెందిన క్రీడా విద్యావేత్త మరియు యువ నాయకురాలు ఓలేటి జ్యోతి డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా అధికారిణిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శభరీష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**- నామినేషన్లు వేయాల్సిన కేంద్రాలు ఇవే**

**- శాయంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణీంద్ర**

శాయంపేట, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ సూర్య : మండలంలో సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ పత్రాలు వేయడానికి ఈరోజు నుండి స్వీకరించబడతాయని ఎంపీడీవో ఫణీంద్ర తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాట్లు చేసామన్నారు. నేటి నుండి 5వ తారీఖు వరకు నామినేషన్ పత్రాలు స్వీకరించబడతాయని తెలియజేశారు. శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లో పత్తిపాక, ఆరేపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట గ్రామాల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించాలని అన్నారు. తహరాపూర్ కౌంటర్లో సూరంపేట, కొత్త గట్టు సింగారం, గట్లకానిపర్తి, నరసింహులపల్లి, తహరాపూర్ గ్రామ అభ్యర్థులు నామినేషన్లు అందజేయాలని కోరారు. పెద్ద కొడపాక గ్రామ కౌంటర్లో జోగంపల్లి, మైలారం, గోవిందా పూర్, పెద్దకూడా పాక గ్రామ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేయాలని కోరారు. ప్రగతి సింగారం కౌంటర్లో వసంతాపూర్, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, అప్పయ్యపల్లి అభ్యర్థులు తమ పత్రాలను అందజేయాలని కోరారు. కాట్రపల్లి గ్రామ కౌంటర్లో నూర్జహాన్ పల్లి, సాధన పల్లి, కాట్రపల్లి, రాజు పల్లి గ్రామ అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేయాలని, అదేవిధంగా కొప్పుల గ్రామ కౌంటర్లో గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ, కొప్పుల గ్రామ అభ్యర్థులు తమ తమ నామినేషన్ పత్రాలను అందచేయాలని తెలిపారు. ఇట్టి సమాచారాన్ని సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు మరియు వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణీంద్ర కోరారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలి

## టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ శబరిష్

మహబూబాబాద్ డిసెంబర్ 02మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల భద్రత లక్ష్యంగా ప్రతి పోలీసు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ ని సందర్శించారు.స్టేషన్‌లో రికార్డులు, పెండింగ్ కేసులు, ఎన్ సిఆర్ పి నమోదు వివరాలు, మహిళల భద్రత, పహారా విధానాలు, నైట్ బీట్ అమలు, రెస్పాన్స్ సమయం, సీసీ ఫుటేజ్ మానిటరింగ్ వంటి అంశాలపై పరిశీలిస్తూ చర్చించారు.రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల దృశ్య గ్రామలను సందర్శిస్తూ ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉండాలని అన్నారు.స్టేషన్‌కు వచ్చే ప్రజల సమయాన్ని వృథా చేయకుండా ఫిర్యాదులను తక్షణం ఎన్ సి ఆర్ పి పోర్టల్‌లో నమోదు చేయాలని,ప్రతి కేసు పై పారదర్శకంగా, బాధ్యతతో పనిచేయాలని,పహారా, నైట్ రౌండ్స్, మహిళల భద్రత కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని ఆదేశించారు. అంతేకాకుండా స్టేషన్ పరిశుభ్రత, విజిలెన్స్, రికార్డుల అప్డేషన్, సోషల్ మీడియా స్పందనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడి స్టేషన్ సేవలపై ఫీడ్‌బ్యాక్ తెలుసుకోవాలన్నారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్‌లపై వివరాలు సమగ్రంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సీఐ మహేందర్ రెడ్డి,సీఐ శరవయ్య, ఎస్ఐ దీపిక, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# హన్మంతాపూర్ పాఠశాలకు మౌలిక వస్తువుల వితరణ



జనగామ టౌన్ డిసెంబర్ 2మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా పాఠశాలలో మౌలిక వసతి సదుపాయాలు కల్పనకు దాతలు అందించే సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల యొక్క అవసరాల కోసం 12 వేల రూపాయల విలువైన మైక్ సెట్, కుర్చీలు, టేబుల్, స్టేషనరీ, క్యాష్ అవార్డులను లయన్ పబ్బా చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ జనగామ జిల్లా చైర్మన్ అందజేసిన వాటిని స్వీకరించిన ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ సంపాదించడం ముఖ్యం కాదు అందులో ఎంతో కొంత సహాయం చేయడం అనేది ముఖ్యమని, తమ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాపరమైనవి అందించుటకు తమ వంతుగా 15 సంవత్సరాలుగా తాను పనిచేస్తున్న పాఠశాలకు వితరణ చేయడం తన అదృష్టమని, పదిమందికి సహకరించే తపన మనిషిలో ఉంటే జన్మ సార్థకము చేకూరుతుందని, తృప్తినిస్తుందని దాతలు విద్యార్థులకు చేయుత నందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని క్రియేటివిటీ పెంచుతుందని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు అందించే సహకారం మరువలేనని అన్నారు. ఈ సందర్భంగా లయన్ పబ్బా చంద్రశేఖర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు, అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ, కార్యదర్శి సురేష్, కోశాధికారి సూదగాని ప్రవీణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి, తుమ్మ ఆరోగ్యమ్మ , అంగన్వాడి టీచర్స్ మమత ,సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

## - సరైన ప్రణాళికతో చదివితేనే లక్ష్యం నెరవేరుతుంది
## - మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి



కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ నందు మంగళవారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పలు అంశాలు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ..పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులుకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బాట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగ కరంగా ఉందని తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులు వివిధ కెరీర్స్ గురించి,విద్యార్థులు వారి కుటుంబ పరిస్థితులు , ఆసక్తులు తెలుసుకునేందు కెరీర్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్ సెల్ఫ్ డిస్కవరీ బుక్ లెట్, కెరీర్ బ్యానర్ వంటి కెరీర్ మెటీరియల్ విద్యార్థులకు అందజేసినట్టు ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ స్టేట్ చాప్టర్ కో ఆర్డినేటర్ రమేష్ దొంత,ప్రాజెక్ట్ లీడ్ వాసుదేవ చారిని పాఠశాల సిబ్బందిని మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు





కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): ధన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు మండలం లోని పెనుగొండ, ధన్నసరి, ఉప్పరపల్లి గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,సొసైటీ సీఈవో గోపాల మల్లారెడ్డి తో కలిసి మంగళవారం సందర్శించి వరి ధాన్యానికి మద్దతు ధర పొందే విషయంలో రైతులను ఉద్దేశించి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చే ముందు 17 శాతం లోపు తేమ ఉండేటట్టు చూసుకొని,వరి పొలం వద్దనే ఆరబోసుకొని చెత్త,మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకుని కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న,ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్.సాయి చరణ్,ఎం.శ్రీనివాస్,డి రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు





బయ్యారం.మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 2.మండలంలో గ్రామ పంచాయతీ నామినేషన్ల పర్వాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నామినేషన్ కేంద్రాలు బయ్యారం ఎంపిడిఓ కార్యాలయం,కొత్తపేట గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి,క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న తీరును బ్యాలెట్ బాక్సుల గదులను పరిశీలించి,నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరుగుతోందా అని ఎంపిడిఓ దీపికను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా హర్టికల్చర్ అధికారి మరియన్న,తాహాశీల్దార్ నాగరాజు,ఎంపిఓ చంద్రమోహన్,పంచాయతీ సెక్రటరీ శ్రీధర్,ఆర్ఐ సందీప్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమ నిర్వహణ

### - గురుస్వామి గుంజ వీరస్వామి.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 2. బయ్యారం మండలానికి చెందిన గురుస్వామి గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో మహబూబాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి మాలాదారుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.గురు స్వామి గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు.శబరిమల యాత్రకు వెళ్లే మాలాదారులకు గురుస్వామి గుంజ వీరస్వామి ఇరుముడి కట్టారు. శబరిమల యాత్రకు వెళ్లే ముందు అయ్యప్ప స్వామి మాలాదారులు ఇరుముడి తల మీద పెట్టుకొని అయ్యప్ప స్వామి నామం పారాయణం చేస్తూ గ్రామోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో గుంజ శివ దంపతులు,ఇతర స్వాములు పాల్గొన్నారు.

## వంగర పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ తనిఖీలు



భీమదేవరపల్లి, డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య): వార్షిక తనిఖీల్లో భాగంగా కాజీపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి మంగళవారం వంగర పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీకి ఎస్ఐ జి. దివ్య ఘన స్వాగతం పలికారు. ఏసీపీ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అనంతరం రిసెప్షన్ సిబ్బంది పనితీరుపై వివరాలు సేకరిం చారు. వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, స్పందన వేగం పై అధికారులు నుండి సమాచారం కోరారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, రౌడీషీటర్ల రికార్డులు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, కోర్టుల్లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతి వంటి అంశాలను సబ్ ఇన్స్పెక్టర్‌తో సమీక్షి ంచారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను కూడా ఏసీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, స్టేషన్‌కు వచ్చే ప్రజల్లో సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగేలా పని చేయాలని సూచించారు. ఫిర్యాదులకు వెంటనే స్పందిస్తూ ప్రజల్లో పోలీ సులపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టాలని, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని అన్నారు. తరువాత స్టేషన్ ఆవరణలో ఏసీపీ పండ్లమొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులిరమేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## వరిపెల్లి కుటుంబంలో శోకసముద్రం



నెల్లికుదురు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో వరిపల్లి యాకయ్య(53)అకాల మరణంతో వరిపల్లి కుటుంబంలో విషాదం అలుముకుంది.ఇటీవలేనే యాకయ్య సతీమణి యాకమ్మ గుండె పోటుతో మృతిచెందగా అసంఘటన నుండి వారు తేరుకొకముందే యాకయ్య మరణంతో అ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.కాగా వరిపల్లి కుటుంబ సభ్యులు పడేమోసి అంతక్రియలో భాగస్వాములు అయ్యారు.యాకయ్య కు కుమారుడు మురళి,కూతురు వసుమతిలు ఉన్నారు.ఈకార్యక్రమంలో వరిపల్లి మల్లయ్య,లక్ష్మయ్య,శ్రీను, ఉప్పలయ్య,డాక్టర్ నరేష్, వెంకటేష్, పూర్ణచందర్, లింగయ్య,కొలిపాక యాకయ్య తోపాటు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు వీరే

### - సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారి జాబితాను మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బండారు వెంకన్న తో కలిసి ప్రకటించారు. బిచ్చ నాయక్ తండ బానోత్ వీరన్న, క్యాంపు తండా సపావట్ జామ, మర్రితండ వాంకుడోత్ తేజ్, సప్పిడి గుట్ట తండా బానోత్ బద్రు నాయక్, సర్వాపురం తండా బానోత్ దేవుజి, మహమూద్ పట్నం కట్ల ఎల్లయ్య, భూక్యరామ్ తండా జాటో సోమీ, ధర్మారం తండా భూక్య ఈశ్వరమ్మ, పీక్ల తండా గుగులోత్ ఝాన్సీ, తౌర్య తండా భూక్య ఉమా, బేరువాడ గుగులోత్ బద్రి, తాళ్లపూస పల్లి కందె నాగన్న, వెంకటగిరి భూక్య సుగుణమ్మ, అన్నారం బండి పృథ్వి, అర్పణ పల్లి చీర వెంకటమ్మ, భవాని గడ్డ తండా నునావత్ లక్ష్మణ్, బోడ మంచ తండా బోడ మంగ్య, గాంధీనగర్ భూక్య రామచంద్రు, కాట్రపల్లి పాల్వాయి వెంకట్ రెడ్డి, కోరుకొండపల్లి యాసాడి బాలాజీ రెడ్డి, రంగాపురం గొల్లపల్లి రాజేశ్వరి, ఉప్పరపల్లి బండారు గోపమ్మ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

### - లింగాలఘణపురం పాఠశాలలో ఘటన









లింగాలఘణపురం డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం లో ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి.పాఠశాల గ్రౌండ్ గదుల పక్కన పసుపు, కుంకుమ, పుర్రె నిమ్మకాయలతో ముగ్గు వేసి పూజలు చేశారు.పాఠశాలలో క్షుద్ర పూజలు చూసి గ్రామస్తులు భయాందోళన చెందారు. క్షుద్రపూజల ఘటనతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. బాధ్యులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.